# కుంకుమ రాగం – విశ్వనాథ పావని శాస్త్రి



నల్లని అద్దంలాగా
నిగనిగలాడుతున్న ఆకాశం,
చీకట్లో నిశ్చలంగా
ఉన్న సరస్సులాగా
ఉంది. ఎక్కడా
చుక్క తోచడంలేదు.

వారం వారం
కథాప్రభ

పుణ్యాత్మురాలు కాదా? తను ముందు పోతే ఆయన అసలు బతకలేదు కదా! మరి ఆయన పోతే తను ఎలా బతకగలుగుతోంది?

భర్త పోతే చాలామంది భర్త మీద పడి విలవిలలాడిపోతారే! తను వాళ్లకిమల్లే ఎందుకు కాలేదు? తనకి భర్తంటే ప్రేమ లేదా?

"అలా భర్త మీద పడి ఏడవడం ప్రేమ అనిపించుకోదు" అన్నదట భర్తృహరి భార్య; భర్తృహరి పోయాడన్న వార్త విని, ఆ వార్త నిజమో అబద్ధమో కూడా తెలుసుకోకుండానే గుండె ఆగి మరణించిందట! తను అలా కూడా కాలేదు. అంటే — తనకి ఆయన మీద ప్రేమ లేదు!

"ఏడిశావులే! నోర్ముయ్!" ఈసారి భర్త గొంతు తన తలలో నుంచి వినిపించింది. తల ఎత్తి చూస్తే, ఆకాశంలో ఉదయిస్తున్న చంద్రవంక ... ఔను చంద్రవంకే!

నుంచి నదిలోకి దిగుతున్న తీర్థయాత్రికుడిలాగా ఉన్నాడు చంద్రుడు. స్నానాల రేవు. పెద్దవాణ్ని గట్టున కూర్చోబెట్టి, మెట్ల మీద నిలుచుంది తను.

"దావోయ్! ఏమిటి ఆలోచిస్తావ్?"

"అబ్బ! నేను దిగలేనండీ!" అంది తను.

"ఏం?"

"చలి!"

"నేనున్నా కదా వెచ్చగా! దా!"

"ఊహుఁ."

"రమ్మంటుంటే!" అని ఆయన చెయ్యి పుచ్చుకుని మెల్లగా గుంజుతుంటే, "అబ్బ! ఉండండి, బుట్టలాగా చీర నీళ్లపైకి తేలిపోతోంది!" అంది తను.

"నువు కిందే ఉన్నావుగా!"

"మీరూ కిందే ఉన్నారుగా!"

"అప్పుడే కదా సరిగాంగ స్నానాలు!" అని తనీను పట్టుకుని ఒక మునుగు మునిగి,

ఇల్లంతా నిద్రపోతోంది. ఇల్లేమిటి, జగత్తే నిద్రపోతోంది. నిద్రపోతోందా, నిద్రపోతున్నట్టు నటిస్తోందా? ఏమైనా రెప్ప వాలడంలేదు వాణెమ్మ గారికి. కదులుతున్న కనుపాపల్లో కాసేపు గది పైకప్పూ, కాసేపు కిటికీలోనుంచి నల్లని ఆకాశం ఆడుతున్నాయి.

"ఎంతసేపు అలా పైకి చూస్తూ పడుకుంటావ్? మెడ నెప్పెడుతుంది, ఇటు తిరుగు!" భర్త గొంతు వినిపించింది. ఉలిక్కిపడి అటు తిరిగింది. హుఁ, ఎవరూ లేరు. ఉలికిపాటే మిగిలింది.

'ఆహా! ఈ పన్నెండు రోజులూ వినపడని ఆయన గొంతు ఇవాళ వినిపించింది. ఎందుకు వినిపించింది? ఈ పన్నెండు రోజులూ ఆయన ఏమైపోయారు? ఇప్పుడు హఠాత్తుగా ఆయన గొంతు వినిపించడమేమిటి? అసలు ఈ పన్నెండు రోజులూ తనకి ఎలా గడిచాయి? అసలు పన్నెండు రోజులు గడిచినట్టు తనకి ఎప్పుడు తెలిసింది? ఎలా తెలిసింది?' ఆశ్చర్యంగా ఉంది. తనకి కళ్లవెంబడి నీళ్లు కూడా రావడంలేదు. నీళ్లు ఇంకిపోయినాయా, అసలు లేవా? లేక, తను ఈ పన్నెండు రోజులూ బతికి లేదా? ఒకవేళ చనిపోయి ఉంటే తిరిగి బతికిందా? తనలాగా ఆయన కూడా తిరిగి బతికి వస్తాడా? వస్తే ఎప్పుడు వస్తాడు? పన్నెండు రోజులు స్తంభించిపోయిన తన మనస్సు ఈ రోజున ఎలా మేలుకుంది? ఇంతలా ఎలా మేలుకుంది? ఎందుకు మేలుకుంది?

తను కూడా ఆయనతో పాటే పోతే బాగుండేదే! అసలు ఆయనకన్నా ముందే పోతే బాగుండేది కదా! తను అంత

ఆనాడు అద్వైతానంద పారవశ్యంలో వెనక్కి ఒళ్లు విరుచుకుంది తను.

"అలా పడుకుని ఒళ్లు విరుచుకుంటుంటే ఎలా ఉన్నావో తెలుసా?" — ఆయన మాటలకి మత్తుగా నవ్వుతూ, ఇంకా ధనుస్సులాగా విరుచుకుంటూ — "ఎలా ఉన్నాను?" అంది తను.

"మంచం మీద చంద్రవంకలా ఉన్నావు."

"మీ రున్నారుగా, నాకేం వంకలుంటాయింక!" అంటున్న తనకి, ఎదురుగా అద్దంలో, విడిపోతున్న మబ్బులా కనబడ్డది ముఖంమీది బొట్టు.

"అబ్బ! బొట్టంతా చెరిపేశారు" అంది తను ఆ మత్తులోనే చిరాకుగా. ఆ చిరాకులో ఒక ఆనందం, ఒక మెచ్చుకోలు, ఒక గారాబం ఉన్నాయి.

"కట్టుకి దిక్కులేదు గాని, బొట్టుకి లెక్కొచ్చింది అమ్మాయి గారికి!" బుగ్గ పట్టు వదలని విక్రమార్కుడు.

"అబ్బ! సర్లెండి, గొప్ప!" లేవబోయింది తను బుంగమూతి పెట్టి.

చంద్రకళ మీది సినీవాలి లేవనీయలేదు.

"అబ్బ, కుంకం భరిణ!" తన గారాం అలానే ఉంది.

"ఎందుకూ! మళ్లీ చెరిగిపోవడమేగా!" అని అంటూనే బల్లమీది భరిణె అందుకుని, చంద్రవంక కొసన మెరిసే నక్షత్రంలాగా, తన నుదుటిన కుంకుమ అద్దాడు.

పై నుంచి కళ్లల్లో ఏదో పడ్డట్టయి, ఉలిక్కిపడింది వాణెమ్మగారు. నవ్వుతున్న ఆయన నోరులాగా కనిపించింది చంద్రవంక!

ఆ చంద్రవంకకే మబ్బులు అడ్డం వస్తున్నాయి. స్నానాల రేవు దగ్గర మెట్ల మీద

"మునుగూ!" అని అంటే, తప్పించుకోవడానికి తను, "మునిగితే బొట్టు చెరిగిపోతుంది, నేను మునగను!" అంది.

"ఇదుగో, నీ కుంకం భరిణె! నువు మునిగి లేచినప్పుడల్లా నీ మొహాన మెత్తుతాను, సరేనా!" అని తాను మునుగుతూ, తననీ ముంచాడు. తన వేషాలు ఆయనకి బాగా తెలుసు. ప్రవాహ వేగానికి కొట్టుకు పోతున్నట్టు నటిస్తూ, ఆయన్ని గట్టిగా కౌగలించుకుంది తను.

కుడిచేత్తో ఎడమ భుజం, ఎడం చేత్తో కుడి భుజం అదుముకుంటున్న వాణెమ్మగారు ఉలిక్కిపడి కళ్లు తెరిచింది. చంద్రుడు కనిపించడంలేదు. కిటికీపైకి వెళ్లిపోయాడు.

తెల్లవారుతోంది. ప్రాక్సతీ ముఖాన చెదిరిన కుంకుమల్లే అరుణ కాంతులు విప్పారుతున్నాయి.

అవును, ఆనాడూ ఇలానే రాత్రంతా నిద్ర లేదు తనకి. పొద్దున్నే ఉగాది. పండక్కి పెద్ద అల్లుడు కూడా వచ్చాడు. పిల్ల లందరినీ ఒక్కొక్కళ్లనీ లేపి, వేడినీళ్లు కాచి, తలంట్లు పోసి, అన్ని పనులూ పూర్తయ్యేసరికి బాగా పొద్దెక్కింది. గబగబా స్నానం చేసి, తడి జుట్టు దూముడి వేసి, చీర చుట్టుకుని వంటింట్లో దూరింది తను. ఉగాది పచ్చడీ, టిఫినూ చేసిన అల్లుడూ, పిల్లలూ వాకిట్లో మామిడి తోరణాలూ — వగైరా పనుల్లో ఉన్నారు. తన వెనకాల చేరిన ఆయన, కొమ్ముల పటకారుతో కంచుగిన్నెను పట్టుకున్నట్టు పట్టుకున్నాడు తనని.

"అబ్బ! ఏమిటిది అసహ్యంగా!" అంది తను పట్టు జారడానికి ప్రయత్నిస్తూ.

"ఏమిటీ, అసహ్యమా? తంతాను, జాగ్రత్త!

# ఆ-శ్రమ

సాత్యకి

జనన మరణాలు ఎవరినీ సంప్రదించవు
శరీరాల్ని సృజించడానికి ఆత్మల్ని అందులో బంధించడానికి
దేహం సందేహంగా మారుతుంది
ప్రాణంగా కలిసి ఉండే పంచభూతాలు విడిపోతే
జీవన్మరణాలు ద్విపదగా సాగే మన బ్రతుకు కరువులో అరువు
అరువ్! దేవుడు పెట్టుబడిగా సాగే
పరిశ్రమే ఆశ్రమం అని
మతం నల్ల ధనానికి తొడిగిన దేవతా వస్త్రమే అని
ధరిత్రిని అరిషడ్వర్గాగ్ని గుండంగా మార్చారని
కానీ మనుగడ కోసం అహోరాత్రాలూ
శ్రమించే ఆ శ్రమ జీవులకు
శ్రమే ఆశ్రమం అని
శ్రమే సాధనాయోగం అని —

అయినా, . ఇన్నాళ్లూ లేని అసహ్యం ఇప్పుడొచ్చిందేమిటి?" పట్టు మరింత బిగుసుకుంది.

"పిల్లలు పెద్దవాళ్లవుతున్నారు. అల్లుడు కూడా వచ్చాడు" అంది తను.

"అయితే నాకు నువు పిల్లవి కాకుండా పోతావా?"

"అబ్బ! చాల్లెండి, అల్లరి!" అన్న తన మాటకి సమాధానంగా — "అల్లరి నీదా, నాదా?" అంటూ అలానే అద్దం తన ముఖాని కెదురుగా ఉంచాడు. తన ముఖాన బొట్టు లేదు. నాలిక్కరుచుకుని "సారీ!" అంటూ వెనక్కి తిరిగిన తన ముఖానికేసి తన ముఖం అదిమి; తన ముఖం మీది కుంకుమ తన ముఖానికి అద్దాడు. ఆ అద్దడంలో తన నుదురు, తన ముక్కు, తన పెదవులు — అన్నీ తనతో ఏకం చేసేశాడు.

అలా ఏకం చేసి ఏమైపోయాడు? ఎక్కడికి పోయాడు? ఎలా పోయాడు ...?

"పోయానంటావా?" ఆయన నవ్వుతున్నాడు.

"పోలేదు.".

"మ రేమిటి సందేహం?"

"ఏమీ లేదు."

"మరైతే అలా ఉన్నావేం?"

"ఎలా ఉన్నాను?"

"అలా బొట్టు లేకుండా ..."

"మీరు పెడతారుగా?"

"మరి నే నెందుకు పెట్టడం లేదు?"

"మీ కెందుకో కోపం వచ్చింది."

"ఔను."

"ఎందుకు?"

"నువ్వు బొట్టు పెట్టుకోలేదని."

"అయితే మీరే పెట్టండి."

"అంటే ... నేను లేననేగా నీ ఉద్దేశ్యం?"

"కాదు, కాదు ... " తనింకా ఏదో చెప్పబోతోంది. గగననాథుడు తూర్పు ముఖాన అద్దిన కుంకుమలాగా ఉదయించాడు సూర్యుడు. ఆ కిరణాలు వాణెమ్మగారి కంట్లో గుచ్చుకున్నాయి.

ఆనాడూ ఇంతే! తన స్నానం అయిపోయింది. చీర చుట్టుకుంటోంది. స్నానాల గది కిటికీలోనుంచి సూర్య కిరణాలు తన కంట్లో పడ్డాయి. పెద్దవాడి కేక వినబడింది. "అమ్మా! అమ్మా! నాన్న ఉక్కిరిబిక్కిరవుతున్నాడు!" గబగబా తను పరుగెత్తింది. పరుగెత్తడంలో కాలు బెణికింది. ఆ విషయం తర్వాత తెలిసింది. ఆయన పక్కన కూర్చుంది. డాక్టరు వచ్చి మందిచ్చి వెళ్లాడు. ఆయన తేరుకున్నాడు. కొడుకూ, కోడలూ, పిల్లలూ అంతా సర్దుకున్నారు.

"అప్పటి నుంచీ అలానే కూర్చున్నావా?"

తను మాట్లాడలేకపోయింది.

"ఇక ఎప్పుడూ అలా కూర్చోకు!" ఆయన మాటలు తనకు అర్థం కాలేదు. తలకింద నుంచి అద్దం తీసి తన ముఖాని కెదురుగా ఉంచాడు. తన ముఖాన బొట్టు లేదు. చటుక్కున లేవబోయింది. బెణికిన కాలు — శరీరం తొణికిసలాడింది. ఆయన తన చెయ్యి పట్టుకున్నాడు. "ఇదుగో!" అంటూ తన గుప్పెటలోనుంచి కుంకుమ భరిణి తీసి తన ముఖాన అద్దాడు. ఆయన వేళ్లు పెదవులలాగా మెత్తగా తన నుదుటికి తగిలాయి.

లేచి కూర్చుంది వాణెమ్మగారు. గోడ కానించిన తన అద్దం కనబడింది. మళ్లీ ఆయన గొంతు వినిపించింది —

"ఓసీ పిచ్చిదానా! నే నెక్కడికిపోతాను? ఎక్కడికీ పోను. పోలేను. బొట్టు పెట్టుకో, పూలు పెట్టుకో! అద్దంలో చూసుకో, నేను కనబడతాను. ఈ పదిరోజులూ పెట్టుకున్నావు కదా! లోకం పెట్టుకోనిచ్చింది కదా! అంటే ఆ పది రోజులూ నే నున్నట్టేనా? నే నంటే నా శరీరమా? శరీరమే అయితే, అది పది రోజుల క్రితం నుంచీ లేదు కదా! శరీరం కాని నేను వేరే ఉంటే, ఆ నేను ఎప్పుడూ ఉన్నా కదా! నువ్వున్నంత కాలం ఉంటా కదా! నీలోనే ఉంటా కదా! నేను కనబడితేనే ఉన్నట్టా? మరి నేను ఊళ్లో లేనప్పు డేమయినట్టు? నువ్వు పుట్టింటి కెళ్లినప్పుడు ఏమైనట్టు? కాబట్టి పిచ్చి పిచ్చి ఆలోచనలు మాను. చక్కగా పూలు పెట్టుకో! బొట్టు పెట్టుకో! ఇప్పు డద్దంలో చూసుకో! నేను కనబడటంలేదూ! అవి లేకుండా చూసుకోకు. ఎవరో భర్త లేని స్త్రీ కనబడుతుంది. అనురాగం ఎరగని స్త్రీ కనబడుతుంది. కుంకుమ రాగానికి చిహ్నం అనురాగ చిహ్నం. వైధవ్యానికి కాదు. అనురాగాన్ని చెరిపేయకు. నీలోనే ఉండనీ! నేను నీలోనే ఉన్నాను. తల్లడిల్లిపోతాను. నేను లేనని ను వ్వనుకోవటమే కాదు, నేనే అనుకుంటాను. నేను ఎక్కడికీ పోలేదు. నీలో ఉన్న నేను, నీలోంచి అద్దంలో నన్ను నేను చూసుకుంటాను. చూసుకుంటున్నాను. ఇప్పుడే కాదు, ఎప్పటికీ చూసుకుంటాను!"

లేచి కూర్చుని తలలో పూలు పెట్టుకుని ముఖాన బొట్టు పెట్టుకుంటూ అద్దంలో చూసుకుంటున్న వాణెమ్మ గారికి తన చెయ్యి తనకే, తన భర్త చెయ్యిలాగే తోచింది.

"మామ్మా! ఇలా ఇన్నాళ్లు అన్నం నీళ్లు మాని ఆ చాప మీద అలానే పడుకుంటే ఏమైపో ..." అంటూ తలుపు తీసుకుని లోపలి కొచ్చిన ఆఖరి మనుమరాలు మంగళ దివ్యమంగళంగా ఉన్న వాణెమ్మ గారిని చూసి ఆశ్చర్యపోయింది.

★